**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : నవంబరు 25, 2016.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం : కాంట్రాక్ట్ లెక్చరర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ...**

ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల్లో 2000 సంవత్సరమునుండి కాంట్రాక్టు లెక్చరర్లుగా పని చేస్తున్న 4,534 మందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

జీ.వో.నెం.142, 143ల ద్వారా 2000 సంవత్సరముతో ఉమ్మడి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను కాంట్రాక్టు లెక్చరర్లతో భర్తీ చేశారు. కాంట్రాక్టు లెక్చరర్స్ నియామకం వల్ల ప్రభుత్వ కాలేజీలు మెరుగైన ఫలితాలు సాధించాయి. వీరిని రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల్లో సహా అనేక సందర్భాల్లో మీరు హామీలు ఇచ్చారు. మన రాష్ట్రంలో వారి సమస్యలను పట్టించుకోవడంలేదు. రెగ్యులరైజ్ చేయడానికి క్యాబినెట్ సబ్‌కమిటీని నియమించినా ఇప్పటి వరకు కాంట్రాక్టు లెక్చరర్స్ సమస్యలు పరిష్కారం కాలేదు. 10వ పి.ఆర్.సి. కాంట్రాక్ట్ లెక్చరర్లకు బేసిక్ మరియు డి.ఏ.ఇవ్వాలని సూచించింది. అయినా ఇప్పటివరకు దానిని అమలు చేయడంలేదు. ఇటీవల సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని తీర్పునిచ్చింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్ల పట్ల చిన్నచూపు చూస్తుంది. 15 సంవత్సరాలుగా అరకొర జీతాలతో వృత్తిలో కొనసాగుతున్న వీరిని రెగ్యులర్ చేయకపోవడం సరికాదు.

అందువల్ల తక్షణం కాంట్రాక్టు లెక్చరర్స్ అందరినీ రెగ్యులరైజ్ చేయాలని, 10వ పి.ఆర్.సి. సూచించిన విధంగా వారికి వేతనం ఇవ్వాలని, తక్షణం ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్లతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి